సాక్షి

# నూతన ఓటర్ల నమోదులో విజ్ఞాన్ యూనివర్సిటీ ఫస్ట్

చేబ్రోలు: వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులు ఓటర్ల నమోదులో మొదటి స్థానంలో నిలిచారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి, గుంటూరు రేంజి ఐజీ తివక్రమవర్మ నుంచి యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ ప్రతినిధి పలుకూరి విజయ్ బాబు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. 13వ నేషనల్ ఓటర్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థుల అధిక సంఖ్యలో నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నందుకు ఈ బహుమతి లభించింది. స్వీప్ కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేసిన 19మంది విద్యార్థుల్ని, స్టూడెంట్ అంబాసిటర్స్‌గా గుర్తించి ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికల్ని అందజేశారు. చైర్మన్ లావు రత్తయ్య, వీసీ పి. నాగభూషణ్, రిజిస్ట్రార్ రఘునాథన్ తదితరులు అభినందించారు.



ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకుంటున్న విజ్ఞాన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రతినిధి విజయ్‌బాబు

Date: 26/01/2023, Edition: Guntur(Prathipadu), Page: 13
Source : https://epaper.sakshi.com/